
ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్


పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు


కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు


ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్


భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు


వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్ లాల్


అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు


సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య


మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజ్.


పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఉపేందర్ రెడ్డి

# బీఫారాలు అందుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

**ఖమ్మం, అక్టోబర్15(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా ఆదివారం తెలంగాణ భవన్‌లో 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బీఫారాలు అందుకున్నారు. వీరిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన 10మంది అభ్యర్థులు బీఫారాలు అందుకున్నారు. వీరిలో పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు, ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్, ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్, పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కె.ఉపేందర్ రెడ్డి, మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజ్, వైరా ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్ లాల్, కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఉన్నారు.




### తెలంగాణ భవితకు భరోసా..

# బిఆర్ఎస్ మ్యానిఫెస్టో

- మ్యానిఫెస్టోతో బిఆర్ఎస్ గెలుపు ఖాయం
- బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ



**శామ్, అక్టోబర్15(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో బిఆర్ఎస్ గెలుపు ఖాయమని, బిఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ భవితకు భరోసా అని బీఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చిన మ్యానిఫెస్టో అని, కేసీఆర్ బీమా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుతో ప్రతి ఇంటికి ధీమా ఇచ్చిందన్నారు. సౌభాగ్య లక్ష్మితో ప్రతి మహిళకు కేసీఆర్ అన్నగా మారారని, తెలంగాణ అన్నపూర్ణతో పేదలకు సన్నబియ్యం అందించే గొప్ప కార్యక్రమానికి అంకురార్పణ జరిగిందన్నారు. పింఛన్లు, రైతుబంధు పెంపుతో వారిలో కొండంత ధైర్యం నింపిన మ్యానిఫెస్టో అన్నారు. హైదరాబాద్‌లో మరో లక్ష మంది పేదల ఆత్మగౌరవాన్ని పెంచబోతోందని, అగ్ర వర్ణ పేద విద్యార్థులకు గురుకులాలతో అత్యుత్తమ విద్యనందించే గొప్ప కార్యక్రమానికి నాంది పలకబోతోందన్నారు. అసైన్డ్ ల్యాండ్ పై ఆంక్షల ఎత్తివేతకు చర్యలతో బలహీనవర్గాలను ఆదుకునే మ్యానిఫెస్టో అన్నారు. సిపిఎస్‌ను వ్యతిరేకిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు మ్యానిఫెస్టో ద్వారా సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారన్నారు. ఇది బి ఆర్ ఎస్ మ్యానిఫెస్టో మాత్రమే కాదని, ప్రజల మ్యానిఫెస్టో అని, ముచ్చటగా మూడోసారి గులాబీ జెండాను రెపరెపలాడించే మ్యానిఫెస్టో అన్నారు. తొమ్మిదిన్నరేండ్లుగా ఇచ్చిన హామీలు అమలు చేసి, ఇవ్వని హామీలను కూడా ఆచరణలోకి తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, విజన్, కమిట్మెంట్ ఉన్న నాయకుడిగా.. ఈ హామీలను సైతం వందశాతం అమలు చేస్తారని ప్రజలు నమ్ముతున్నారన్నారు. అందుకే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలు సంబురాల్లో మునిగితే.. ప్రతిపక్షాలు మాత్రం నైరాశ్యంలో మునిగిపోయాయని, సీఎం కేసీఆర్ మాస్టర్ స్ట్రోక్‌తో దిక్కుతోచని స్థితిలో పడిపోయాయని విమర్శించారు.